
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రాజన్న సిరిసిల్ల
జిల్లా వార్తలు
3★★★
గురువారం 11 జనవరి 2024



టెక్స్‌టైల్ పార్కు ఎదుట కార్మికుల ధర్నా 6
విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి 6



వరినాట్లు వేస్తున్న మహారాష్ట్ర కూలీలు

యాసంగి జోరు

- వలస కూలీలతో నాట్లు
- ఇతర రాష్ట్రాల నుంచి రాక
- జిల్లాలో 1.73 లక్షల ఎకరాల్లో వరి సాగు
- ఇప్పటి వరకు 86,830 ఎకరాల్లో వరినాట్లు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

జిల్లాలో యాసంగి పనులు జోరందుకున్నాయి. వ్యవసాయ కూలీల కొరతతో వరినాట్లు కొంత మందకొడిగా సాగాయి. కూలీల కొరతకు వలస కూలీలతో ఊరట లభించింది. వివిధ రాష్ట్రాల నుంచి కూలీలు ఉపాధి వెతుక్కుంటూ జిల్లాకు రావడంతో నాట్ల జోరు పెరిగింది. జిల్లాలో 1.73 లక్షల ఎకరాల వరి సాగుకు 86,830 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. భూగర్భ జలాలు పెరగడం, సమృద్ధిగా వర్షాలు కురవడం వంటి వాటితో మూడేళ్లుగా రైతులు వరి సాగువైపే మొగ్గు చూపుతూ వస్తున్నారు. దీంతో వరి సాగుకు కూలీల కొరత ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో ఆరు రాష్ట్రాల నుంచి జిల్లాకు వ్యవసాయ పనుల కోసం కూలీలు రావడంతో రైతులకు ఊరట లభించిందని చెప్పుకోవచ్చు. గడిచిన సీజన్‌లలో కూడా వలస కూలీలతోనే సాగు చేసుకున్న రైతులు ప్రస్తుత యాసంగిలోనూ వలస కూలీలతోనే పనులు చేయించుకుంటున్నారు. మూడు సంవత్సరాలుగా రెండు పంటల్లోనూ రైతులకు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలే ఆధారమయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అన్నదాతలకు వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు పడడం, ప్రాజెక్ట్‌లలో, చెరువులు, కుంటల్లోకి నీరు చేరడం, బోరు బావుల్లో సమృద్ధిగా నీళ్లు ఉండడం వంటివాటితో ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 1.82 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తుండగా వరి 1.73లక్షల ఎకరాల్లో పండించనున్నారు.

ప్రస్తుతం జిల్లాలో నాట్లు

మండలం	నాట్లు (ఎకరాల్లో)
బోయినపల్లి	8200
చందుర్తి	10300
గంభీరావుపేట	15500
కోనరావుపేట	6000
ముస్తాబాద్	10000
రుద్రంగి	2770
సిరిసిల్ల	1600
తంగళ్లపల్లి	8500
వీర్నపల్లి	4560
వేములవాడ	1440
వేములవాడ రూరల్	3860
ఎల్లారెడ్డిపేట	8100
మొత్తం	86,830

వలస కూలీలతో పనులు వేగం

రెండు సంవత్సరాలుగా వానాకాలం, యాసంగి సీజన్‌లలో జిల్లాకు ఇతర రాష్ట్రాల నుంచి ఉపాధి వెతుక్కుంటూ వరినాట్లకు కూలీలు వలస వస్తున్నారు. జిల్లాలోని గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, ఇల్లంతకుంట, బోయినపల్లి, వేములవాడ ప్రాంతాల్లో వలస కూలీలు వరినాట్లు వేస్తున్నారు. ఇక్కడి మధ్యవర్తులు కొందరు బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్ రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలకు ఎకరానికి రూ.5500 నుంచి రూ.6500 వరకు వలస కూలీలకు చెల్లిస్తున్నారు. స్థానికంగా ఉండే కూలీలకు కూడా డి మాండ్ పెరిగింది. గతంలో రూ.300 నుంచి రూ.400 వరకు ఉండే కూలి ప్రస్తుతం రూ.500 నుంచి రూ .600 వరకు చెల్లిస్తున్నారు. మగ కూలీలకు రూ.700 నుంచి రూ.800 వరకు ఇస్తున్నారు. దీంతోపాటు సిరిసిల్ల జిల్లాకు సరిహద్దులో ఉన్న సిద్ధిపేట, కరీంనగర్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాల నుంచి పొరుగు గ్రామాలకు వరినాట్లకు వచ్చే కూలీలకు రవాణా చార్జీలు అదనంగా చెల్లిస్తున్నారు. రైతులు మాత్రం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కూలీలతో నాట్లలో వేగం పెరిగిందని చెబుతున్నారు.

● నాట్లు పూర్తయ్యే వరకు ఉంటాం



- స్కంద, మహారాష్ట్ర కూలీ

ఏ గ్రామం వెళ్లినా నాట్లు పూర్తయ్యే వరకు అక్కడే ఉంటాం. మహారాష్ట్రలో మా ఊళ్లో పనులు లేకపోవడంతో ఇంత దూరం వచ్చాం. ఎనిమిది మంది ఆడవాళ్లం, ముగ్గురు మగవాళ్లతో కలిసి నాట్లు వేస్తాం. మగవాళ్లు నారు తీసి పొలాల్లో వేస్తారు. ఆడవాళ్లు నాట్లు వేస్తారు.

● ఆరు గంటలకే నాట్లు మొదలు



- దీప, కూలీ, మహారాష్ట్ర

మహారాష్ట్ర నుంచి వచ్చాం. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు నాట్లు వేస్తాం. ఒక రోజు రెండు ఎకరాల్లో నాట్లు వేస్తాం. ఉపాధికి సరిపడా కూలి దొరుకుతుంది. ఫిబ్రవరి చివరి వరకు ఉంటాం. ఎకరానికి రూ.5500తోపాటు ఆటో కిరాయి ఇస్తారు.

● రెండు నెలలు ఉపాధి



- సంజీత్‌విశ్వాస్, వలస కూలీ, ఉత్తరాఖండ్

మాది ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని రుద్రపూర్ గ్రామం. మా ఊరిలో పని దొరకని రోజు ఖాళీగా ఉండేవాళ్లం. తెలంగాణలో వరి నాట్లు వేసే సీజన్‌లో మూడేళ్లుగా ఎల్లారెడ్డిపేట, దుమాల, వెంకటాపూర్, అల్మాస్‌పూర్, బొప్పాపూర్ గ్రామాలకు వలస వస్తున్నాం. ఎకరం నాటు వేస్తే రూ.4800 తీసుకుంటున్నాం. 10 మందిమి కలిసి రోజుకు 6 నుంచి 8 ఎకరాల వరకు నాటు వేస్తున్నాం. మాకు రెండు నెలల పాటు ఉపాధి దొరుకుంది.

● నాలుగేళ్లుగా వస్తున్నాం



- బీమల్, వలస కూలీ, ఉత్తరాఖండ్

మా ఊరిలో ఉపాధి లేకపోవడంతో నాలుగేళ్లుగా ఇక్కడికి వలస వస్తున్నాం. వరి నాట్లు వేసి నాలుగు పైసలు సంపాదించుకుంటున్నాం. అక్కడ నాట్లు వేయడం కాగానే ఆంధ్రప్రదేశ్‌కు వెళ్తాం. అక్కడ మరో రెండు నెలలపాటు ఉంటాం. అన్ని ఖర్చులు పోను నెలకు రూ.30 వేల వరకు సంపాదిస్తున్నాం.

బీడీలు వదిలి పొలంబాట

జిల్లాలో మహిళలకు బీడీ పరిశ్రమతోనే ఉపాధి లభించేది. బీడీల కంటే వరినాట్లతో కూలి ఎక్కువగా వస్తుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో బీడీలు చుట్టే కార్మికులు పొలంబాట పడుతున్నారు. రోజంతా బీడీలు చుడితే రూ.200కు మించి లభించని పరిస్థితుల్లో వరినాట్లతో రూ.500 వరకు కూతా లభించడం, సాయంత్రం వరకు పని ముగుస్తుండడంతో వ్యవసాయ పనులపై మహిళలు ఆసక్తి చూపుతున్నారు.

న్యూస్ పేపర్ ఏజెన్సీఅసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ

సిరిసిల్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల న్యూస్ పేపర్ ఏజెన్సీ అసోసియేషన్ 2024 క్యాలెండర్‌ను ఎస్పీ అఖిల్‌మహాజన్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, అసోసియేషన్ అధ్యక్షుడు యెల్లె రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు గొల్లపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు, సంయుక్త కార్యదర్శి బొద్దుల బాలకిషన్, కోశాధికారి గుండెల్లి నాగభూషణం, సలహాదారుడు బైరి దేవదాస్, పిస్క సాయికుమార్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఠాణా దివస్

- ఎస్పీ అఖిల్ మహాజన్


దరఖాస్తు స్వీకరిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

చందుర్తి, జనవరి 10: గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఠాణా దివస్ ప్రతీ నెల ఒక పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. చందుర్తి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఠాణా దివస్‌లో ప్రజల నుంచి 36 అర్జీలు స్వీకరించారు. వెంటనే సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్‌లపై నమ్మకం కలిగేలా, దివ్యాంగులు, వృద్ధులు, దూరప్రాంతాల నుంచి కార్యాలయానికి రాలేని వారికి చేరువగా వెళ్లడానికి ఠాణా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు కమ్యూనిటీ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని, ప్రజలతో మమే కమవుతూ, గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నామని అన్నారు. తమ పరిధిలో లేని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసు కెళ్తామని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పర్యవేక్షిస్తామని తెలిపారు. కుటుంబ సంబంధిత సమస్యలు షీ టీమ్, సఖి సెంటర్ వారి ఆధ ర్యంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. భూ సమస్యలలో క్రిమినల్ సమస్య ఉంటే వాటిలో సంబంధించిన అధికారులకి ఆదేశాలు ఇచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అధికా రులను ఆదేశించారు. ప్రజలను భయభ్రాం తులకు గురి చేస్తూ భూములను ఆక్రమించే వారిపై క్రిమినల్ కేసులతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేయాలని సూచించారు. సివిల్ సమస్యలకు సంబంధించి లీగల్ సర్వీసెస్ అథారిటీ వాళ్లతో అవగాహన కల్పిస్తామన్నారు. ఇరు వర్గాల మధ్య మధ్యవర్తిత్వం చేస్తూ సమస్యలు పరిష్కరిస్తామని, డబ్బులు వసూలు చేసే వారిపై మాకు ఫిర్యాదులు వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తప్పవని, శాంతి భద్రతలను పరిరక్షిం చడంలో పోలీస్ శాఖ కీలకంగా వ్యవహరిస్తుం దన్నారు ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ కిరణ్ కుమార్, ఎస్.ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గుంత వద్ద తాత్కాలిక మరమ్మతు

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన


మరమ్మతు చేసిన అధికారులు

గంభీరావుపేట, జనవరి 10 : ఆంధ్రజ్యోతిలో బుధవారం వచ్చిన పొంచి ఉన్న ప్రమాదం ప్రమాదకర గుంత కథనంపై అధికారులు స్పందించారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ సమీపాన మూల మలుపు వద్ద రోడ్డు పక్కనే గుంత ప్రమాదకరంగా ఉండటంపై ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. దీనిపై సంబంధిత అధికారులు ఆ ప్రమాదకర గుంత చుట్టు రాళ్లు పెట్టి, గుంతలో చెట్ల కొమ్మలను వేసి తాత్కలిక మరమ్మతులు చేయించారు.

నేర రహిత పల్లెలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం


మాట్లాడుతున్న డీఎస్పీ ఉదయ్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట, జనవరి 10: నేర రహిత పల్లెలుగా తీర్చిదిద్దడమే పోలీసు శాఖ లక్ష్యమని సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్‌రెడ్డి అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డిపల్లిలో బుధవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటా సోదాలు జరిపి కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకున్నారు. అనుమానిత వ్యక్తుల ఆధార్ కార్డులను పరిశీలించారు. గంజాయి, మాదక ద్రవ్యాలు, పేలుడు పదార్థాలను గుర్తించేలా జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఉదయ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల రక్షణ, సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకమని స్థానికులు, ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి ఏర్పాటు చేయాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. నంబర్ లేని 47 ద్విచక్రవాహనాలు, కారు, ఆటోను సీజ్ చేశామని డీఎస్పీ ఉదయ్‌రెడ్డి పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. సీఐలు శశిధర్‌రెడ్డి, సదన్‌కుమార్, ఎస్సైలు రమాకాంత్, వెంకటేశ్వర్లు, మహేశ్, నవత, మల్లేశం పాల్గొన్నారు.

గోదాదేవికి కుంకుమ పూజలు

చందుర్తి, జనవరి 10 : చందుర్తి మండలం మల్యాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా గోదాదేవికి బుధవారం కుంకుమపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 12న లక్ష పుష్పార్చన, 13న ఆలయంలో ఉదయం 10 గంటలకు లక్ష్మీనారాయణ హోమం, సాయంత్రం 5 గంటలకు స్వామివారు, అమ్మవార్ల శోభా యాత్ర, 14న వేంకటేశ్వర స్వామివారి గోదారంగనాథుల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

పాఠశాలలో మాక్ పోలింగ్

చందుర్తి, జనవరి 10 : చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాక్ ఎలక్షన్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు పాల్గొని, తరగతికి ఒకరిని లీడర్స్, స్కూల్ లీడర్‌గా ఒకరిని ఎన్నుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు రేగొండ సత్యనారాయణ పర్యవేక్షకుడిగా, ఎన్నికల అధికారిగా మారం హన్మాండ్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం మల్లారెడ్డి, శ్రీలత, సదానందం, సుజాత, కవిత, అంబటి శంకర్ పాల్గొన్నారు.

రికార్డులు సరిగా లేకపోతే చర్యలు


వివరాలు తెలుసుకుంటున్న అడిషనల్ డీఆర్డీవో

వేములవాడ టౌన్, జనవరి 10 : వేములవాడ మండలంలోని అయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల రికార్డులు సరిగా లేకపోతే చర్యలు తప్పవని అడిషనల్ డీఆర్డీవో మదన్‌మోహన్ అన్నారు. మండల పరిషత్ ఆవరణలో బుధవారం సామాజిక తనిఖీలో భాగంగా ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లను, పంచాయతీ కార్యదర్శుల వద్ద పలు రికార్డులను పరిశీలించారు. చంద్రగిరిలో ఈసీ బుక్ రికార్డులు సరిగా లేవని, ప్రకృతి వనంలో నాటిన మొక్కలలో 900 వరకు తక్కువ వచ్చాయని అన్నారు. హరితహారం, అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా 20 వేలకు పైగా మొక్కలు చనిపోయినట్లు తనిఖీల్లో తేలిందన్నారు. సంబంధిత అధికారులను ప్రశ్నించగా దగ్గరలో మట్టి క్వారీ ఉండడంతో మొక్కలు ఎండిపోయాయని ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మదన్‌మోహన్ మాట్లాడుతూ గ్రామాల్లో హరిత హారంలో నాటిన మొక్కలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉపాధి హామీపనుల్లో భాగంగా రోజువారిగా రిజిస్టర్‌లో రికార్డులు నమోదు చేయాలని సూచించారు. అభివృద్ధి పనులకు సంబంధించి చాలా మంది బిల్లులు పెట్టడం లేదని, బిల్లులు పోయాయనే సమాధానం రాకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూర వజ్రవ్వబాబు, వైస్ ఎంపీపీ ఆర్సీరావు, సర్పంచ్‌లు ఏపీడి నర్సింహులు విజిలెన్స్ వింగ్ రామారావు, రాకేష్ ఉన్నారు.

ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి


ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పనుల మ్యాపును పరిశీలిస్తున్న కలెక్టర్

సిరిసిల్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పెండింగ్ భూ సేకరణ నిర్మాణ పనుల పురోగతి, ప్యాకేజీ 9, 12, పెండింగ్ పనులపై జిల్లా అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అటవీ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, స్టేజ్ 2, స్టేజ్ 1 పెండింగ్ భూ సేకరణ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్ట్‌లకు నిధులు కావాల్సి వస్తే సమగ్ర ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించాలన్నారు. అటవీ అనుమతులు సకాలంలో రాక జిల్లాలో కొన్ని చోట్ల రోడ్లు, ఇతర అభివృద్ధి, నిర్మాణ పనులు వేగంగా చేయలేక పోతున్న దృష్ట్యా రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పెండింగ్ సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి బాలమణి, ఆర్డీవో మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గంగయ్య, ఈఈ ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ట్రైనీ ఐపీఎస్


మొక్క అందజేస్తున్న ట్రైనీ ఐపీఎస్

సిరిసిల్ల కలెక్టరేట్, జనవరి 10 : కలెక్టర్ అనురాగ్ జయంతిని జిల్లాకు శిక్షణ కోసం వచ్చిన ట్రైనీ ఐపీఎస్ అధికారి రాహుల్‌రెడ్డి బుధవారం కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిలాలో పర్యటించి పూర్తి వివరాలను తెలుసుకోవాలని సూచించారు.

కొండపోచమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సత్యం

బోయినపల్లి, జనవరి 10: బోయినపల్లి మండలంలోని కోరెం గ్రామ శివారులో ఉన్న కొండపోచమ్మ తల్లిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్‌రెడ్డి మహేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, పడాల రాజిరెడ్డి ఉన్నారు.

అర్బన్ బ్యాంక్ చైర్మన్‌పై అనర్హత వేటు

సిరిసిల్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ గాజుల నారాయణపై అనర్హత వేటు పడింది. బుధవారం జిల్లా సహకార అధికారి బుద్ధనాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ నారాయణ ముగ్గురు పిల్లలు కలిగి ఉన్నందుకు అనర్హుడిగా ప్రకటించారు. రాగుల రాములు ఫిర్యాదుతో కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా సహకార అధికారి విచారణ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా 2. 1. 1996 తరువాత మరొకరు ఉండడంతో నారాయణ చైర్మన్‌గా అనర్హుడని ప్రకటిస్తూ ఉపాధ్యక్షుడు గడ్డం విఠల్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

తంగళ్లపల్లి, జనవరి 10: తంగళ్లపల్లి గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ఎంపీపీ పడిగెల మానస రాజు, స్థానిక సర్పంచ్ అంకారపు అనిత రవీందర్ బుధవారం ప్రారంభించారు. ఉపాధిహామీ నిధులు రూ. 20 లక్షల వ్యయంతో భవనం నిర్మించారు. ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి, వార్డు సభ్యులు సుద్దాల అరుణ, రెడ్డి పర్శరాములు, ఆసాని లక్ష్మారెడ్డి, సల్లంగుల బాలకృష్ణ, కోడం భవిత, క్యారం జగత్, నాయకులు పుర్మాణి లింగారెడ్డి, వైద్య శివప్రసాద్, ఆసాని సత్యనారయణరెడ్డి, జల్గం ప్రవీణ్, సుద్దాల శ్రీనివాస్, చుక్క శేఖర్, చంద్రమౌళి, ప్రశాంత్, ప్రతాప్‌రెడ్డి, అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన బోధన పద్ధతులను అవలంబించాలి

సిరిసిల్ల కలెక్టరేట్, జనవరి 10: ప్రభుత్వ పాఠశాలల్లో నూతన బోధన పద్ధతులను అవలంబించాలని డీఈవో రమేష్ కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘాలు సమస్యల పరిష్కరించడంతోపాటు ప్రభుత్వ విద్యా వవస్థ బలోపేతంలో క్రియాశీలంగా వ్యవహరించాలని సూచించారు. పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గన్న మనేని శ్రీనివాసరావు, ఎడ్ల కిషన్, రాష్ట్ర సంఘం బాధ్యులు చిప్ప యాదగిరి, నీలి శ్రీనివాస్, కర్ణుకార్‌రెడ్డి, దుబ్బాక ప్రభాకర్, మనువాడ శంకర్‌రావు, కిరణ్, అనందరావు, జిల్లా సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలు

సిరిసిల్ల క్రైం , జనవరి 10: మాదకద్రవ్యాల నిర్మూలన, వాటి వినియోగం ద్వారా కలిగే అనర్థాలపై యువతలో అవగాహన పెంపొందించడం కోసం యాంటీ డ్రగ్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం (పెయింటింగ్) పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిలాల్లో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో విద్యార్థులతో గత సంవత్సరం యాంటీ డ్రగ్స్ క్లబ్‌లను ఏర్పాటు చేసి అవగాహనతోపాటు, చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించామన్నారు. పాఠశాలల్లో, కళా శాలల్లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలు, అవగాహనపై 19న చిత్రలేఖనం (పెయింటింగ్) పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 1 నుంచి 5, 6 నుంచి 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ వారు వేర్వేరుగా పాల్గొనవచ్చని అన్నారు.

దరఖాస్తులను త్వరగా ఆన్‌లైన్ చేయాలి

వేములవాడ టౌన్, జనవరి 10: ప్రజాపాలన దరఖాస్తులను త్వరతగతిన ఆన్‌లైన్‌లో ఎంట్రీ చేయాలని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి అన్నారు. వేములవాడ మున్సిపల్ కార్యలయంలో కొన సాగుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను బుధవారం పరిశీలించారు. ఇచ్చిన గడువు లోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందపరుచాలన్నారు. దరఖాస్తులో ఉన్న వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఉన్నారు.

ఈ పాస్ మిషన్ ద్వారానే విక్రయించాలి

కోనరావుపేట, జనవరి 10 : ఎరువుల దుకాణాల యజమానులు ఈ పాస్ మిషన్ ద్వారానే అమ్మకాలను కొనసాగించాలని లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని కోనరావుపేట వ్యవసాయ అధికారి వెంకట రామమ్మ అన్నారు. కోనరావుపేట మండలం బావుసాయిపేటలో ఫర్టిలైజర్ దుకాణాలను బుధవారం తనిఖీ చేశారు. ఎరువుల గ్రౌండ్ బ్యాలెన్స్‌ను పాస్ మిషన్ బ్యాలెన్స్ ట్యాలి ఉండేటట్లు చూసుకోవాలన్నారు.

అంధకారంలో అక్కపల్లి

ఎల్లారెడ్డిపేట జనవరి10: ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడంతో బుధవారం అంధకారం నెలకొంది. మర్మతుకు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో చీకట్లు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న సిబ్బంది అక్కడకు వచ్చి మరమ్మతు చేయకుండా వెనుదిరగడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఫోన్లు చేసినా సమస్యను పట్టించుకోకపోవడం సరికాదని ప్రజలు మండిపడ్డారు.

బాలుడిని పనిలో పెట్టుకున్న వ్యాపారిపై కేసు

గంగాధర, జనవరి 10: బాలుడిని పనిలో పెట్టుకున్నందుకు గంగాధరలో ఓ వ్యాపారిపై బుధవారం జువైనల్ యాక్ట్ కేసు నమోదైంది. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా ప్రత్యేక బృందం గంగాధరలో తనిఖీలు చేపట్టింది. కిరాణ దుకాణంలో పనిచేసున్న 14 సంవత్సరాల బాలుడిని అధికారులు గుర్తించారు. బృందంలో సభ్యుడైన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు జువనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం 374ఐపీసీ ప్రకారం దుకాణదారుడిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం. అనంతరం బాలుడిని జిల్లాలోని బాలల సమితి ముందు ప్రవేశపెట్టి బాలుడి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిసింది.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

పెగడపల్లి, జనవరి 10: గంజాయి రవాణా చేస్తున్న ఒక వ్యక్తిని బుధవారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ సీహెచ్. సతీష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం సాయంత్రం గంజాయి సరఫరా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పెగడపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మల్యాల సీఐ కోటేశ్వర్ ఆధ్వర్యంలో పెగడపల్లి ఎస్ఐ సతీష్ పోలీస్ సిబ్బందితో కాపుకాసారు. అనుమానాస్పదంగా కనిపిం చిన వ్యక్తి వద్ద హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేయగా అందులో 1.720 కిలోలు గంజాయి లభించింది. దాని విలువ దాదాపు రూ.35 వేలు ఉంటుందని పోలీ సులు తెలిపారు. గంజాయి తరలిస్తున్న రాచర్ల వంశీ (22) వద్ద నుంచి గంజాయితో పాటు రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ కోటేశ్వర్ తెలిపారు.

అదనపు వరకట్నం కేసు నమోదు

సిరిసిల్ల క్రైం, జనవరి 10: సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్‌కు చెందిన అప్పాల మహేష్‌పై అదనపు వరకట్నం కేసు నమోదు చేసినట్లు సీఐ ఉపేం దర్ తెలిపారు. బుధవారం మహేష్ భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు భర్త మహేష్‌తో పాటు అత్త దేవలక్ష్మీ, మామ శంకరయ్య, కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వివాహమై 5 సంవ్సరాలు గడిచినప్పటికీ అదనంగా రూ.5 లక్షలు వరకట్నం తేవాలని మానసికంగా వేధించడంతో గృహహింస కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

సిరిసిల్ల క్రైం, జనవరి 10: సిరిసిల్ల పట్టణంలోని ఓ రైస్‌మిల్లులో క్వింటాల్ రేషన్ బియ్యం విక్రయించేందుకు వస్తున్న వేములవాడకు చెందిన బి రాజయ్యపై కేసు నమోదు చేసినట్లు సీఐ ఉపేందర్ తెలిపారు. వేములవాడలో సేకరించిన క్వింటాల్ రేషన్ బియ్యాన్ని టీవీఎస్ చాంప్‌పై తీసుకవస్తుండగా పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బావిలో దూకి వృద్ధురాలి ఆత్మహత్య

ధర్మపురి, జనవరి 10: ధర్మపురి మండలంలోని పెద్దనక్కలపేట గ్రామంలో అనుపురం లక్ష్మి(66) అనే వృద్ధురాలు బుధవారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మి ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెందిన ఆమె రాత్రి వేళలో ఇంటి నుంచి బయటకు వెళ్లింది. ఉదయం కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతకగా తన వ్యవసాయ బావిలో శవమై తేలింది. కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించి శవాన్ని బయటకు తీయించారు. మృతురాలి కొడుకు తిరుపతి ఫిర్యాదు మేరకు శవ పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ దత్తాత్రి ఆధ్వర్యంలో హెచ్‌సీ ఎండీ సలీం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చైల్డ్ పోర్న్ వీడియోలు
షేర్ చేసిన వ్యక్తి రిమాండ్

వేములవాడ రూరల్, జనవరి 10: చైల్డ్ పోర్న్ వీడియోస్ షేర్ చేసిన వ్యక్తిని బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లికి చెందిన మల్యాల అరవింద్ చైల్డ్ పోర్న్ వీడియోలు డౌన్‌లోడ్ చేసి సోషల్ మీడియా ద్వారా ఇతరులకి షేర్ చేస్తున్నాడని హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ పోలీస్ నుంచి సమాచారం అందినట్లు తెలిపారు. ఈ మేరకు రూరల్ ఎస్సై మారుతి మంగళవారం సాయంత్రం చెక్కపల్లి శివారులోని పెద్దమ్మతల్లి గుడి వద్దకు వెళ్లగా అరవింద్ పారిపోవడానికి ప్రయత్నించాడని, వెంటనే పట్టుకొని అతడి ఫోన్ పరిశీలించగా అశ్లీల చిత్రాలు ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. అరెస్టు చేసి విచారించగా అశ్లీల చిత్రాలను డౌన్ లోడ్ చేసి ఇతరులకు షేర్ చేసి డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిపాడన్నారు. దీంతో కేసు నమోదు చేసి రూరల్ సీఐ కృష్ణకుమార్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చైల్డ్ పోర్న్ వీడియోస్ చూసినా, డౌన్‌లోడ్ చేసినా కఠిన చర్యలుంటాయని ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి వారిపై సైబర్ సెక్యూరిటీ పోలీసుల నిఘా నిరంతరం ఉంటుందని పేర్కొన్నారు.

తోట నిర్మలారాణికి అలిశెట్టి పురస్కారం


తోట నిర్మలారాణి

కరీంనగర్ కల్చరల్, జనవరి 10: తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో అందించే అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారాన్ని 2024 సంవత్సరానికి కరీంనగర్ కాపువాడకు చెందిన రచయిత్రి తోట నిర్మలారాణికి శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఫిలిం భవన్‌లో అందజేయనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కవి, విమర్శకుడు సీతారాం, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, తెరవే రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కొండి మల్లారెడ్డి, బూర్ల వేంకటేశ్వర్లు తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. కవులు, రచయితలు పాల్గొనాలని కోరారు.

రాజన్నకు భక్తుల మొక్కులు

వేములవాడ టౌన్, జనవరి 10: వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో బుధవారం భక్తుల సాధరణ రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించి కల్యాణకట్టలో తలనీలాలను సమర్పించారు. అనంతరం ధర్మదర్శనం, శీఘ్రదర్శనం క్యూలైన్‌ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించి రాజన్నను దర్శించుకున్నారు. రాజన్నకు ప్రీతిపాత్రమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు.

ముగిసిన మల్లికార్జున స్వామి జాతర

గొల్లపల్లి, జనవరి 10: మండలంలోని మల్లన్నపేట గ్రామంలో ఏడు వారాలుగా జరుగుతున్న శ్రీ మల్లిఖార్జున స్వామి జాతర ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం చివరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులు ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి తమ ఇష్ట దైవానికి బోనాలు సమర్పించారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారులు కొండూరు రాజేందర్ శర్మ, కొండూరు రఘునందన్ శర్మ వేద మంత్రోచ్ఛరణల నడుమ మల్లిఖార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సర్పంచ్ సిద్ధంకి నర్సయ్య, ఎంపీటీసీ గోస్కుల రాజన్న, ఉప సర్పంచ్ బేర కిషోర్, ఆలయ ఈవో విక్రమ్, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ కొండూరు శాంతయ్య ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. జాతర ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల జడ్పీ సీఈవో రఘువరన్ జాతర చివరి రోజు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

కన్నుల పండువగా వీరభద్రస్వామి కల్యాణం

తలంబ్రాలు తీసుకువచ్చిన మంత్రి పొన్నం దంపతులు


కొత్తకొండలో శ్రీవీరభద్రస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భీమదేవరపల్లి, జనవరి 10: కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి కల్యాణం.. కమనీయం..రమణీయంగా వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య బుధవారం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి కల్యాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్-మంజుల దంపతులు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీవీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు స్వామివారి కల్యాణంతో ప్రారంభమయ్యాయి. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి వేలాది మంది భక్తుల సమక్షంలో కన్నుల పండువగా పల్లకిలో తీసుకువచ్చారు. స్వామివారి పుష్కరిణి పక్కన గల కల్యాణ మండపంలో కల్యాణం వైభవంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌గుప్తా నిర్వహించారు. స్వామి వారి కల్యాణానికి కొత్తకొండ, ముస్తాఫాపూర్, ధర్మారం, చంటయ్యపల్లి, గొల్లపల్లి, గట్లనర్సింగాపూర్, తదితర గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారి కల్యాణాన్ని తిలకించి పులకించిపోయారు. ఆలయ ఈవో కిషన్‌రావు కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈసందర్భంగా భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్‌కుమార్, ముల్కనూర్, వంగర ఎస్‌ఐలు సాయిబాబు, నీలోజు వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ మేరకు స్వామివారి కల్యాణానికి మహిళలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణాలన్ని కిటకిటలాడాయి. కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్‌రావు, జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, మంజూలరెడ్డి, ఎంపీపీ జక్కుల అనిత-రమేష్, జడ్పీటీసీలు వంగ రవి, మాజీ చైర్మన్లు చంద్రశేఖర్‌గుప్తా, చిట్టంపల్లి అయిలయ్య, ఆర్ వెంకట్‌రెడ్డి, పిడిశెట్టి కనుకయ్య, కాసం రమేష్‌గుప్తా, సర్పంచ్‌లు దూడల ప్రమీల-సంపత్, రొంటాల ప్రభాకర్, గుంటి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో 8 మంది డీబార్

గణేశ్‌నగర్, జనవరి 10: శాతవాహన విశ్వవిద్యాలయం డిగ్రీ ఒకటో, మూడో సెమిస్టర్ పరీక్షల్లో మంగళవారం 8మంది విద్యార్థులు డీబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎస్వీ శ్రీరంగప్రసాద్ తెలిపారు. సెమిస్టర్-1లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిరిసిల్లలో-1, శ్రీశివాని డిగ్రీ కళాశాల సిరిసిల్లలో-1, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంబీరావుపేటలో-4, అపూర్వ డిగ్రీ కళాశాల కరీంనగర్‌లో-1, మూడో సెమిస్టర్‌లో శివాని డిగ్రీ కళాశాల కరీంనగర్‌లో ఒకరు డీబార్ అయినట్లు తెలిపారు.

నకిలీ గల్ఫ్ ఏజెంట్ రిమాండ్

కోనరావుపేట, జనవరి 10: నకిలీ గల్ఫ్ ఏజెంట్‌గా చలామణి అవుతూ ఓ ఇద్దరి వ్యక్తులను గల్ఫ్ దేశం పంపిస్తానని మోసం చేసిన నకిలీ గల్ఫ్ ఏజెంట్‌ను అరెస్టు చేసి బుధవారం రిమాండ్ పంపినట్లు కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంలోని బాలాజీ ట్రావెల్స్ యజమాని ధరావత్ విట్టల్, నిమ్మపల్లి గ్రామానికి చెందిన వికృతి రాజు, దొంతరవేణి మహేష్‌లను గల్ఫ్‌దేశం పంపిస్తానని చెరో లక్ష రూపాయలు తీసుకొని నకిలీ వీసా ఇచ్చి మోసం చేయడంతో అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు.

డీ8 ఉపకాలువకు మరమ్మతు పనులు

గన్నేరువరం, జనవరి 10: మండలంలోని ఖాసింపేట నుంచి మాదాపూర్‌కు వెళ్లే డీ8 ఉపకాలువలో పిచ్చి మొక్కలు, మట్టి కూరుకుపోవడంతో గత సంవత్సరం నుంచి రైతులకు నీరందక ఆందోళన చెందుతున్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం కెనాల్‌లోని చెట్లు, మట్టిని తొలగించే పనుల ప్రారంభించారు. ఎంపిపి లింగాల మల్లారెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవిందర్‌రెడి, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

రమేష్‌బాబు పౌరసత్వం కేసు విచారణ వాయిదా

వేములవాడ టౌన్, జనవరి 10 : తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో వేములవాడ మాజీ శాసనసభ్యుడు చెన్నమనేని రమేష్‌బాబు కేసు బుధవారం విచారణ జరిగింది. ఈ మేరకు సుదీర్ఘ వాదనల అనంతరం రమేష్‌బాబు తరపు న్యాయవాదులను పూర్తి వివరాలతో రావాలని, కేసును తిరిగి శుక్రవారం వాయిదా వేస్తున్నట్లు కోర్టు తెలిపిందని ఆది శ్రీనివాస్ తరుపు న్యాయవాదులు పేర్కొన్నారు.

దొంగతనం కేసులో ఆరుగురి అరెస్టు


నిందితుల అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న ఆర్‌పీఎఫ్ సీఐ సురేష్

అంతర్గాం, జనవరి 10: విధుల్లో ఉన్న రైల్వే ఉద్యోగిని బెదిరించి రైల్వే ఆస్తిని దొంగిలించిన కేసులో ఆరుగురిని బుధవారం అరెస్టు చేసినట్లు రామగుండం రైల్వే ప్రొటక్షన్స్ ఫోర్స్(ఆర్‌పీఎఫ్) సీఐ బుర్ర సురేష్‌గౌడ్ తెలిపారు. డిసెంబరు 14న అంతర్గాం మండల పరిధిలోని విలేజి అంతర్గాం శివారు గోదావరి రైల్వే బ్రిడ్జి వద్ద ట్రాక్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం పవన్ కుమార్‌ను మంచిర్యాలకు చెందిన కడమంచి మహేష్, కడమంచి శ్రీను, చింతల శేఖర్, వనరాశి మల్లేష్, ఇగ్గన నగేష్, వనరాశి ఉప్పలయ్య బెదిరించి మెటీరియల్‌ను దొంగిలించారు. నిందితులను అదుపులోకి తీసుకుని దొంగిలించబడిన మెటీరియల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కాజీపేట రైల్వే కోర్టులో హాజరుపర్చనున్నట్లు సీఐ పేర్కొన్నారు. రైల్వే ఆస్తులను దొంగిలించినా, ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌పీఎఫ్ సీఐ బుర్ర సురేష్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ శేఖర్‌రెడ్డి, సిబ్బంది ఐలయ్య, సుమన్, ఓంవీర్ పాల్గొన్నారు.

బెల్టు షాపులపై పోలీసుల దాడులు

● రూ, 12,380ల మద్యం సీజ్ ● కేసు నమోదు

సైదాపూర్, జనవరి 10: సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి, రాయికల్ గ్రామాల్లో బెల్టు షాపులపై పోలీసులు దాడులు నిర్వహించారు. రూ.12,380ల మద్యం సీజ్ చేసి, నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు బుధవారం వెన్నంపల్లి, రాయికల్‌లో పోలీస్ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. వెన్నంపల్లి గ్రామానికి చెందిన తోట రవి బెల్టు షాపులో రూ. 2580, రాయికల్ గ్రామానికి చెందిన బత్తిని రాజయ్య బెల్టు షాపులో రూ. 9,800ల మద్యం పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జన్ను ఆరోగ్యం హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, జనవరి 10: ఎల్లారెడ్డిపేట మండల శివారులోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద కామారెడ్డి- సిరిసిల్ల ప్రధాన రహదారిపై బుధవారం రోడ్డు ప్రమాదంలో గంబీరావుపేటకు చెందిన యువకుడు కిషోర్‌తో పాటు మరో యువకుడు కుల్‌దీప్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కిషోర్, కుల్‌దీప్‌కుమార్ బైక్‌పై పెట్రోల్ బంక్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా గొల్లపల్లి నుంచి సిరిసిల్ల వైపునకు వెళ్తున్న ట్రాలీ ఆటో ఢీకొట్టింది. సమాచారం అందుకున్న ఎస్సై రమాకాంత్ క్షతగాత్రులను మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కుల్‌దీప్‌కుమార్ పరిస్థితి విషమంగా మారడంతో సిరిసిల్లకు తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ చెట్టుకు ఢీకొని డ్రైవర్ మృతి

మానకొండూర్, జనవరి 10: మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో బుధవారం చెట్టుకు ట్రాక్టర్ ఢీకొని డ్రైవర్ మృతి చెందినట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గయ్యపల్లికి చెందిన నందగిరి సాయినంద్ (26) అనే యువకుడు ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జగ్గయ్యపల్లి నుంచి కూలీలతో ట్రాక్టర్‌లో శ్రీనివాస్‌నగర్ గ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో ఓ వాహనాన్ని తప్పించబోయి పక్కన ఉన్న చెట్టును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో సాయినంద్ తలకు తీవ్రగాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి సోదరి తిరుమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రైతు వేదికలో ప్రైవేట్ కంపెనీ కార్యక్రమం

శంకరపట్నం, జనవరి 10: శంకరపట్నం మండలం కన్నాపూర్ క్లస్టర్ రైతు వేదికలో ఓ ప్రైవేట్ పెస్టిసైడ్ కంపెనీ ప్రమోషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ రైతు వేదికలో ప్రైవేట్ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారని కొంత మంది స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ప్రైవేట్ కంపెనీ బుధవారం రైతు వేదికలో పెస్టిసైడ్స్ ప్రమోషన్ కార్యక్రమం నిర్వహించడానికి స్థానికంగా ఉండే రైతులను పెద్ద సంఖ్యలో పోగు చేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయంపై మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌ను వివరణ కోరగా తన అనుమతి లేకుండానే కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఎలాంటి అనుమతి ఇవ్వలేదన్నారు.

ప్రకృతి వనం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

ఇల్లందకుంట, జనవరి 10: మండలంలోని ఎర్రగట్టు గుట్ట సమీపంలోని బోగంపాడు, సిరిసేడు గ్రామాల ప్రకృతి వనాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను వెంటనే శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగ రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం ధ్వంసం చేసిన ప్రకృతి వనాన్ని కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. దీనిపై అధికారులు పట్టించుకోవడం లేదనే అనుమానం వస్తోందన్నారు. సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు చోద్యం చేస్తూ వారికి సంబంధం లేనట్లుగా వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో అజ్గర్, బోగం శ్యామ్, మురహరి నరేందర్, రేణుకుంట్ల సారయ్య, మర్రి సాయి, రేణుకుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తూ పూరి గుడిసె దగ్ధం

కాల్వశ్రీరాంపూర్, జనవరి 10: మండలంలోని తారుపల్లి గ్రామానికి చెందిన దోబుల మొగిలికి చెందిన పూరి గుడిసె ప్రమాదవశాత్తు నిప్పంటుకుని బుధవారం దగ్ధమైంది. ఈ ప్రమాదంలో విలువైన సామగ్రితో పాటు టేకు దుంగలు, రెండు బైకులు పూర్తిగా కాలిపోయాయి. గుడిసెలో ఉన్న గేదె, గేదె పిల్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు ఐదు లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు ఇంటి యజమాని మొగిలి తెలిపారు. సంఘటన స్థలాన్ని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, ఆర్ఐ నర్సింగం పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గుడిసెలో ఉన్న విలువైన వస్తువులతో పాటు రెండు బైకులు పూర్తిగా కాలిపోయాయని, ప్రమాదం జరిగినప్పుడు గుడిసెలో ఉన్న గేదెలకు తీవ్ర గాయాలయ్యాయన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం అందేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, నకినపల్లి స్వామి, దోబుల మోహన్‌రావు, దోబుల మల్లయ్య, అంజన్న పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

కరీంనగర్ క్రైం, జనవరి 10 : కరీంనగర్ రూరల్ మండలం సీతారాంపూర్ గ్రామంలో నివాసం ఉంటున్న బత్తిని శ్రీకాంత్(25) అనే యువకుడు కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కొత్తపల్లి ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ భార్య, పిల్లలతో సహా గత కొద్ది రోజులుగా సీతారాంపూర్‌లో ఉంటూ ఒక గ్యాస్ కంపెనీలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. కొద్దిరోజుల నుంచి అతను కడుపునొప్పితో బాధపడుతూ ఆర్ఎంపీ వద్ద గోళీలు తెచ్చుకుని వాడకుంటుండేవాడని మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. బుధవారం ఉదయం 9 గంటలకు కడుపునొప్పి వస్తుందని పడుకుంటానని చెప్పి గదిలోకి వెళ్లి కొద్దిసేపటికి ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడని, వెంటనే భార్య, తల్లిలు కలిసి ఉరినుంచి శ్రీకాంత్‌ను కిందకు దించి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్ క్రైం, జనవరి 10 : ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ట్రాక్టర్లను పట్టుకున్నామని కరీంనగర్ ఒకటో ఠాణా పోలీసులు తెలిపారు. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు బుధవారం ఉదయం 4:30 గంటలకు మానేరు బైపాస్ రోడ్‌లో ఇసక ట్రాక్టర్‌ను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ శివరాత్రి కుమారస్వామిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే కట్టరాంపూర్‌లో మంగళవారం అర్ధరాత్రి ఇసుక ట్రాక్టర్‌ను బ్లూకోల్ట్స్ పోలీసులు తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడైందని పోలీసులు తెలిపారు. డ్రైవర్ లోకిని రమేష్‌పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామన్నారు.

నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇవ్వాలి

కరీంనగర్ టౌన్, జనవరి 10: రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవుల్లో హైదరాబాద్ కేంద్రంగా పనిచేసిన నాయకులకే కాకుండా అన్ని జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో పనిచేసిన ఉద్యమకారులను గుర్తించి ప్రాధాన్యం ఇవ్వాలని టీజేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పదేళ్లుగా నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా పనిచేసిన వారిని, ప్రజల పక్షాన ఉద్యమించిన వారిని గుర్తించాలని కోరారు.

కొండగట్టు హుండీ లెక్కింపులో చేతివాటం

● రూ. 11,010 అపహరణ ● నిందితుడిని పోలీసులకు అప్పగించిన దేవస్థానం అధికారులు


హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

మల్యాల, జనవరి 10: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం హుండీలను బుధవారం లెక్కింపు చేపట్టగా ఆలయ ప్రసాదాల తయారీలో పని చేసే తాత్కాలిక ఉద్యోగి ఒకరు నగదు దొంగిలించాడు. లెక్కింపు సందర్భంగా ఆలయంలోని హుండీలను విప్పి సంచులతో అందులోని డబ్బులను తీసుకువచ్చి ప్రాకార మండపంలో లెక్కింపు చేస్తుంటారు. అయితే లెక్కింపునకు ముందు నాణేలను, నగదును వేరు చేస్తారు. వేరు చేసే క్రమంలో ప్రసాదాల తయారీ సిబ్బంది కొడిమ్యాల మండలం నాచుపల్లికి చెందిన కొలగాని రవి అనే సిబ్బంది రూ.500నోట్లు 11తో పాటు రూ. 10 అందులో నుంచి తీసి దాచుకోవడంతో అక్కడ లెక్కింపునకు వచ్చిన భక్తుడు ఒకరు చూసి అధికారులకు సమాచారం అందించాడు. దీంతో అక్కడే గల ఉమ్మడి కరీంనగర్ దేవాదాయ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్, ఈవో వెంకటేష్ వెంటనే అతన్ని అక్కడి ఏఎస్సై చిలుక శ్రీనివాస్‌తో పాటు పోలీసులకు అప్పగించి నగదు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మల్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈవో ఫిర్యాదు మేరకు పోలీసులు రవిపై కేసు నమోదు చేశారు.

● పర్యవేక్షణ అంతంత మాత్రమే

భక్తులు సమర్పించే డబ్బులు, బంగారు, వెండి కానుకల లెక్కింపు, తూకంపై ఏళ్లుగా ఆరోపణలు ఉన్నాయి. లెక్కింపు సమయంలో సిబ్బంది చేతివాటంకు పాల్పడిన సంఘటనలు ఉండగా కౌంటింగ్ ప్రక్రియపై తరచూ విమర్శలు వస్తూనే ఉన్నాయి. హుండీల కౌంటింగ్ సందర్భంగా దేవస్థానం అధికారులు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో దేవస్థానం అధికారులు, పోలీసుల సమక్షంలో కౌంటింగ్ చేపడుతుంటారు. పర్యవేక్షణ పకడ్బందీగా లేక తరచూ దొంగతనాలు జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి. గతంలో హుండీ లెక్కింపు సమయంలో చోరీ ఘటనలు జరిగినా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

హుండీ ఆదాయం రూ.71.73 లక్షలు

మల్యాల: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం హుండీల ఆదాయాన్ని అధికారులు బుధవారం లెక్కింపు చేపట్టారు. 35 రోజులకు హుండీల ద్వారా రూ.71,73,723 నగదు దేవస్థానంకు సమకూరింది. ఈ లెక్కింపులో నగదుతో పాటు 51 గ్రాముల మిశ్రమ బంగారం, 3.200కిలోల మిశ్రమ వెండి, 30 విదేశీ కరెన్సీ లభించినట్లు ఈఓ పి.వెంకటేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ దేవాదాయశాఖ ఏసీ చంద్రశేఖర్, ఏఈవో బుద్ది శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్‌శర్మ, సునీల్, ఆలయ సిబ్బంది, ఏఎస్సై చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఫైనల్స్‌లో ముగ్గులు వేస్తున్న పోటీదారులు



సినీనటి అనన్యతో సెల్ఫీ దిగుతున్న యువతులు, మహిళలు



ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గు వద్ద మహిళలు

ముగ్గుల హరివిల్లు

ఉత్సాహంగా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీ ఫైనల్



ముగ్గు వేస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని



ముగ్గు వేస్తున్న కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డి



ముగ్గులను పరిశీలిస్తున్న అతిథులు



ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న కెనరాబ్యాంక్ ముత్యాల ముగ్గుల పోటీలు (పవర్డ్ బై ఎయిమ్స్ విద్యాసంస్థలు, బెంగళూరు.. రియల్ పార్టనర్: స్వర్గసీమ సుకేతన) ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్స్‌లో పోటీదారులు వేసిన ముగ్గులతో ఇంద్రధనస్సు నేలకు దిగి వచ్చిందా అనిపించింది. తెలంగాణవ్యాప్తంగా 45 కేంద్రాల్లో పోటీలు జరగగా, ఉమ్మడి జిల్లా నుంచి ఒకరు ఫైనల్స్‌లో తమ ముగ్గులతో పోటీ పడ్డారు. సినీనటి అనన్య నాగళ్ల, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినితో పాటు కాంగ్రెస్ నేత ఝాన్సీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సినీనటి అనన్య



ముగ్గులు వేస్తున్న మహిళలు





అతిథులకు స్వాగతం పలుకుతున్న ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్ ఇన్‌చార్జి కృష్ణప్రసాద్, స్టేట్ బ్యూరో చీఫ్ ఉప్పులూరి మురళీకృష్ణ

పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

ముస్తాబాద్, జనవరి 10: ముస్తాబాద్ మండల కేంద్రంలోని మహర్షి ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల ఛైర్మన్ జలజ ఆధ్వర్యంలో విద్యార్థులు గాలిపటాలు, సంక్రాంతి ముగ్గులు ఆకట్టుకున్నాయి. ఎస్సై శేఖర్‌రెడ్డి దంపతులు వేడుకలకు హాజరయ్యారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

కోనరావుపేట, జనవరి 10: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితునికి కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు బుధవారం అందజేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ గ్రామానికి చెందిన నేలకొండ శశాంక్ తన సెల్ ఫోన్‌ను నిజామాబాద్ గ్రామంలో 20 రోజుల క్రితం పోగొట్టుకున్నాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు వెతికి పోగొట్టుకున్న 20 వేల సెల్‌ఫోన్ ను పోలీస్ స్టేషన్లో అందజేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చందుర్తి, జనవరి 10: చందుర్తి మండలం కిష్టంపేట, కట్టలింగంపేటలో ఇటీవల మృతి చెందిన వుగిలే మల్లవ్వ, బోడపట్ల లస్మవ్వ కుటుంబాలతోపాటు కట్టలింగంపేటలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మల్లారపు పోచయ్య-మల్లవ్వ దంపతులను బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బుధవారం పరామర్శించారు. మండల అధ్యక్షుడు ఎల్లయ్య, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కిషన్‌రావు, సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మార్కెట్ ఛైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అశోక్, ఎంపీటీసీ రమేష్ రావు, సర్పంచ్‌లు కల్పన నరేష్, పర్శరాములు, ఆనంద్, జమున పాల్గొన్నారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు ఐఎస్‌వో పత్రం

వేములవాడ టౌన్ జనవరి 10: వేములవాడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీకళాశాల ఐఎస్‌వో సర్టిఫికెట్ పొందినట్లు ప్రిన్సిపాల్ పద్మజ బుధవారం తెలిపారు. ఎడ్యుకేషనల్ క్వాలిటీ మేనేజ్మెంట్, ఎనర్జీ మేనేజ్మెంట్, ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్ సిస్టం అంశాలతో కళాశాల ఐఎస్‌వో పొందినట్లు పేర్కొన్నారు. సహాయ సహకారాలు అందించిన గురుకుల కార్యదర్శి నవీన్ నికో లస్, జాయింట్ సెక్రెటరీ నిరూప, ఓఎస్‌డీ భాను ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

సిరిసిల్ల రూరల్, జనవరి 10: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో డిసెంబరు 13న వేములవాడ మండలం అనుపురంలో జరిగిన అండర్ - 14 కబడ్డీ పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు సిరిసిల్ల పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారని కరస్పాండెంట్ నాగుల సంతోష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. పట్టణంలోని పత్తిపాక వీధిలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న శ్రీనిధి, సీహెచ్ పల్లవి, అక్షయ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా వారిని బుధవారం కరస్పాండెంట్‌తోపాటు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ నెల 16, 17, 18, తేదీల్లో జనగామ జిల్లా కేంద్రంలో జరగనున్నట్లు చెప్పారు.

గోరంటాలలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

గంభీరావుపేట, జనవరి 10 : గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను బుధవారం ప్రారంభించారు. రైతులకు లోవోల్టేజీ సమస్యను నివారించేందుకు రూ.4 లక్షల అంచనాలతో నూతనంగా అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. నాఫ్స్‌కాబ్ ఛైర్మన్ కొండూరు రవీందర్‌రావు, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఎంపీటీసీ అంజిరెడ్డి పాల్గొన్నారు.

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన గాంధీ

గంభీరావుపేట, జనవరి 10 : టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌ను బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కొండూరు గాంధీ కలిశారు. హైదరబాద్‌లో మహేష్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సింగిల్ విండో డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి ఉన్నారు.

కేజీబీవీని పరిశీలించిన ప్యానల్ కమిటీ

గంభీరావుపేట, జనవరి 10 : గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీబీవీని బుధవారం జిల్లా ప్యానల్ కమిటీ సందర్శించింది. కేజీబీవీలో జరుగుతున్న పాఠశాల, కళాశాల తరగతుల నిర్వహణ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు 2023, 24 సంవత్సరానికి సంబంధించి పాఠ్యాంశ బోధన, తరగతుల నిర్వహణ, హాస్టల్ నిర్వహణ, గతేడాది ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. డీఈవో రమేష్, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ పద్మజ, ప్యానల్ కమిటీ లీడర్ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, జనవరి 10: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రాజెక్టులు రూపొందించి రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలువడం అభినందనీయమన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉత్తమ విద్యార్థులకు సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అనంతరం బాదిత కుటుంబాలను పరామర్శించారు. ఎంపీపీ వుట్కూరి వెంకటరమణారెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మిబాలరాజు, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, ప్రధానోపాధ్యాయిని ప్రేమలత, పీఆర్టీయూ అధ్యక్షుడు తూముకుంట మోహన్‌రెడ్డి, నోడల్ అధికారి మహేష్‌చంద్ర, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్, మాజీ ఫ్యాక్స్ ఛైర్మన్ ఐరెడ్డి అనంతరెడ్డి పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు మెంగని రాజు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట మున్నూరు కాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అల్లం లక్ష్మణ్, మెంగని మనోహర్, ఆది దేవేందర్, శీలం స్వామి, బొప్ప నర్సయ్య, జిల్లెల్ల మల్లేశం, శీలం సుధాకర్ పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను, డైరీని బుధవారం ఎమ్మార్సీ ఆరణలో మండల విద్యాధికారి బన్నాజీ ఆధ్వ ర్యంలో ఆవిష్కరించారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఓలాద్రి ఎల్లారెడ్డి, మధు సూదన్, రవీందర్ రెడ్డి, రాజ్‌కుమార్, రాధకిషన్‌రావు, లక్ష్మణ్, రవి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి : చందుర్తి మండల టీపీటీఫ్ బాధ్యులు బుధవారం సంఘం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.టీపీటీఫ్ మండల అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి సంజీవ్ కుమార్, జిల్లా బాధ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

చందుర్తి: చందుర్తి పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్లను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్, సనుగుల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రేగొండ సత్యనారాయణ బుధవారం ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్ చారి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మారం హన్మండ్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవర్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం మల్లారెడ్డి, మండల అసోసియేట్ అధ్యక్షుడు కైరి లింగయ్య, ఉపాధ్యాయులు గుండెల్లి ప్రకాష్, బూరుగు శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, సదానందం, ద్యావ మల్లారెడ్డి, పాము వెంకట్, గుమ్మడి కవిత, మర్రిపల్లి సౌజన్య, కంకణాల కవిత, జక్కన్న, మమత, మిడతపల్లి

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి

సిరిసిల్ల రూరల్, జనవరి 10: త్వరలో జరగనున్న పార్లమెంటరీ స్థాయి, స్థానిక సంస్థల ఎన్నికలకు బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వర్దవెల్లి స్వామిగౌడ్ కోరారు. సిరిసిల్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జిల్లా కార్యనిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం డబ్బు, మద్యం ద్వారానే పేదల ఓట్లను ఉన్నత వర్గాల పార్టీలు కొల్లగొట్టాయన్నారు. రానున్న ఎన్నికల్లో అమ్ముడు పోని ఓటర్లను నాయకులను తయారు చేసేందుకు బీఎస్పీ కార్యకర్తలు, నాయకులు క్షేత్ర స్థాయిలో రాజ్యాంగబద్ధమైన రాజకీయ పోరాటాన్ని చేయాలని కోరారు. సిరిసిల్ల నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే కేటీఆర్, కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. విలీన గ్రామాలను వెంటనే పంచాయతీలుగా మార్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి గజ్జెల అశోక్, జిల్లా ఇన్‌చార్జి మ్యాకల మునీందర్, జిల్లా ప్రధానకార్యదర్శి బొడ్డు మహేందర్, కోశాధికారి మహ్మద్ అబ్దుల్‌నబీ, జిల్లా కార్యదర్శి అర్కుల రమేష్, సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షుడు లింగంపల్లి మధుకర్, వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు దయ్యాల ఉదయ్, కోరుట్ల రమేష్, దొబ్బల నరేష్ పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రారంభం

తంగళ్లపల్లి, జనవరి 10: తంగళ్లపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రొటోకాల్ నిబంధనలకు విరుద్ధంగా ప్రారంభించడంపై డీపీవో రవీందర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఇతర ముఖ్యులను ఆహ్వానించలేదని సామాజిక మాధ్యమాలలో ప్రసారం కావడంతో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. దీంతో తంగళ్లపల్లి పంచా యతీ కార్యదర్శికి, పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్, స్థానిక సర్పంచ్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మూడు రోజుల్లో సమాధానం చెప్పాలని పేర్కొన్నారు.

బంద్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

సిరిసిల్ల రూరల్, జనవరి 10:సిరిసిల్లలో పాలిస్టర్ వస్త్రపరిశ్రమల నిరవధిక బంద్ నిర్ణయాన్ని యజమానులు ఉపసంహరించుకోవాలని, మర మగ్గాల కార్మికులకు పనులను కల్పించాలని సీఐటీ యూ పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్య క్షుడు మూషం రమేష్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాటా డారు. ఈ నెల 15 నుంచి పాలిస్టర్ వస్త్ర పరిశ్రమలను బంద్ చేయనున్నట్లు పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తిదారుల సంఘం నిర్ణయం తీసుకుందని, వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. మార్కెట్ పరిస్థితి అనుకూలంగా వచ్చేవరకు రోజుకు ఒక షిఫ్ట్ చొప్పునైనా కార్మికులకు ఉపాధిని కల్పించాల న్నారు. మొత్తం పరిశ్రమలను బంద్ చేస్తే కార్మికు లతో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని, యజమాలు తీసుకున్న నిర్ణయంపై సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ , చేనేత జౌళిశాఖ అధికారులు వెంటనే స్పందించి పరిశ్రమలను నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, పవర్‌లూం వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు నక్క దేవదాస్, నాయకులు బెజుగం సురేష్, మోర తిరుపతి, దాసరి కుమార్, రూప పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ పార్కు ఎదుట కార్మికుల ధర్నా



ధర్నా చేస్తున్న కార్మికులు

తంగళ్లపల్లి, జనవరి 10: మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని డిమాండ్ చేస్తూ టెక్స్‌టైల్ పార్కు వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో తంగళ్లపల్లి మండలం బదనపల్లి టెక్స్‌టైల్ పార్కు ఎదుట బుధవారం కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ టెక్స్‌టైల్ పార్కులోని యజమానులు మూసివేసిన యూనిట్లను వెంటనే తెరిపించాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలు బంద్ చేయడంతో కార్మికులకు వేతనం రాకా పండుగ పూట పస్తులు ఉండే పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం వెంటనే మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని, కార్మికులకు పని కల్పించాలని కోరారు. బంద్ కాలానికి వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టెక్స్‌టైల్ పార్కు అభివృద్ధి, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలన్నారు. టెక్స్‌టైల్ పార్కు పవర్‌లూం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్, అక్కల శ్రీనివాస్, ఆడెపు శుభ శేఖర్, కనకయ్య, రాజేంద్రప్రసాద్, రమేష్. నరేష్, రాజు, నాగయ్య, మహేందర్, వార్పిన్ యూనియన్ నాయకులు నరేందర్, దయా నంద్, బాబు, వైపని యూనియన్ నాయకులు మోహన్, శేఖర్, ముకుందం, జాఫర్స్ యూనియన్ నాయకులు రమేష్, నరేష్ పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతలతో శోభాయాత్ర

వేములవాడ టౌన్, జనవరి 10 : అయోధ్య రాముడి అక్షింతలను వేములవాడ మున్సిపల్ పరిధిలోని బొజ్జపల్లిలో శోభయాత్ర చేపట్టారు. బొజ్జ భారతి, రేగుల దేవరాజు, కోరె రవి, వేములవాడ ఈశ్వర్, రేగుల సుధాకర్, రామంచ శ్రీనివాస్, సంపత్, బొజ్జ మల్లయ్య, భూముల మల్లయ్య, లాల శంకర్, ఎనుగల యాదయ్య బొజ్జ రమేష్ ఉన్నారు.

కోనరావుపేట:అయోధ్య రామయ్య అక్షింతలను మండలంలోని నిమ్మపల్లిలో బుధవారం ఇంటింటా పంపిణీ చేశారు. ఎలగందుల గణేష్, అబ్బాస్, లక్ష్మీ నారాయణ, మధు, సంతోష్, శ్రీనివాస్, మోహన్ పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో విచారణ

చందుర్తి, జనవరి 10 : చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఓ వృద్ధురాలిపై జరిగిన అత్యాచారంపై వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి బుధవారం విచారణ జరిపారు. గ్రామ శివారులోని శ్మశాన వాటిక పరిసరాలను పరిశీలించారు. సీఐ కిరణ్ కుమార్, ఎస్సై అశోక్ ఉన్నారు.

ఏకపక్ష నిర్ణయం సరికాదు

సిరిసిల్ల రూరల్, జనవరి 10: సిరిసిల్లలో మాంద్యం పేరుతో పాలిస్టర్ వస్త్ర పరిశ్రమల బంద్‌కు యజమానులు ఏకపక్షంగా బంద్ పిలుపు ఇవ్వడం సరికాదని సీపీఐ లాల్ బావుటా చేనేత పవర్‌లూం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల పట్టణం సుభాష్‌నగర్‌లోని కార్మిక భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్‌కు తొత్తులుగా పనిచేసిన యజమానులే వస్త్ర పరిశ్రమల బంద్‌కు పిలుపునిచ్చారాన్నరు. సంక్రాంతి పండుగ రోజు సమ్మెలోకి వెళ్తే కార్మికుల కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ కాలంలో ఎన్నడూ సమ్మెకు వెళ్లని పాలిస్టర్ యజమాను ఎవరి ప్రోద్భలంతో సమ్మెలోకి వెళ్తున్నారో సిరిసిల్ల ప్రజలకు తెలుసన్నారు. సిరిసిల్లలో వారం రోజుల క్రితం వస్త్ర పరిశ్రమ సమస్యపై జరిగిన చర్చల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పాత బకాయిలను చెల్లిస్తామని హామీ ఇచ్చారని, అయినా యజమానులు సమ్మెలోకి వెళ్తామనడం దుర్మార్గమైన చర్య అన్నారు. యజమానులకు చిత్తశుద్ధి ఉంటే వస్త్ర పరిశ్రమల్లో సంక్షోభం రావడానికి గల ప్రధాన కారణం ఎమ్మెల్యే కేటీఆరే అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు చంద్రమౌళి, సంఘం అధ్యక్షుడు వేణు, అన్నల్‌దాస్ గణేష్, విజయ్ పాల్గొన్నారు.

రామన్నపేటలో చోరీ

చందుర్తి, జనవరి 10 : చందుర్తి మండలం రామన్నపేటలో తిప్పని లచ్చవ్వ ఇంట్లో దొంగలు పడ్డారు. గ్రామస్థులు, పోలీసుల కథనం ప్రకారం.. లచ్చవ్వ బుధవారం ఉదయం కరీంనగర్‌లోని ఆస్పత్రికి వెళ్లింది. తాళం వేసి అక్కడే ఇంటి ముందే భద్రపరిచింది. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటికి చేరుకుంది. సాయంత్రం వేళలో ఓ మహిళ కూలి డబ్బులు ఇచ్చి వెళ్లింది. ఇంట్లోని బీరువాలో డబ్బులు పెట్టేందుకు వెళ్లగా తాళం తీసి ఉంది. అందులో ఉన్న 8 తులాల బంగారం నగలు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ కిరణ్ కుమార్, ఎస్సై అశోక్ విచారణ చేపట్టారు.

ఘనంగా మహాలింగార్చన

వేములవాడ టౌన్, జనవరి 10 : దక్షిణకాశీ వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో బుధవారం మహాలింగార్చన కార్యక్రమాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. మాస శివరాత్రి సందర్భంగా ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ నేతృత్వంలో అర్చకులు ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించి పరివార దేవతార్చనలు చేపట్టారు. సాయంత్రం లింగాకృతిలో దీపాలను అలంకరించి మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.